# News Items in Various Daily News Papers on 19-11-2016

## In EENADU

### ప్రతి జిల్లా కేంద్రంలో న్యాక్ శిక్షణ కేంద్రం!

- జిల్లాల్లో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ
- సమీక్షలో మంత్రి తుమ్మల

ఈనాడు, హైదరాబాద్:నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో జాతీయ నిర్మాణ అకాడమీ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ - న్యాక్) శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర రహదారులు - భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. న్యాక్ పాలకవర్గ పునర్ వ్యవస్థీకరణ తరవాత ఇక్కడి రహదారులు - భవనాల శాఖ కార్యాలయంలో శుక్రవారం తొలి సమీక్ష సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. సమావేశానికి మంత్రి తుమ్మల అధ్యక్షత వహించారు. న్యాక్‌కు ఇచ్చే కార్పస్ ఫండ్‌కు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రాన్ని కోరాలని తీర్మానించారు. ప్రతి జిల్లా కేంద్రంలో డీఆర్‌డీఏ శిక్షణ కేంద్రాల్లో రెండు మూడు గదులు కేటాయించాలి. అన్ని ప్రైవేటు ఇంజినీరింగు, పాలిటెక్నిక్, ఐటీఐలలో కూడా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చే కోర్సులను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని తీర్మానించారు.

**పదో తేదీలోగా మరమ్మతులు:** హైదరాబాద్ నగరంలో అంతర్భాగంగా ఉన్న జాతీయ రహదారుల మరమ్మతులను వచ్చే నెల పదో తేదీలోగా పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు స్పష్టం చేశారు. ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు ప్రారంభానికి ముందుగానే మరమ్మతులు పూర్తి చేయాలని, కేంద్రం నుంచి రావాల్సిన జాతీయ రహదారుల ప్రాజెక్టుల విషయంలో త్వరలో కేంద్రానికి లేఖ రాసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు. సమావేశంలో ముఖ్యకార్యదర్శి సునీల్‌శర్మ, ఉన్నతాధికారులు విజయ్‌ప్రకాష్, పి.బిక్ష పతి, రవీందర్‌రావు, గణపతిరెడ్డి, బిల్డర్స్ అసోసియేషన్ తెలంగాణ శాఖ ఛైర్మన్ సుగుణాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## In Namaste Telangana

### జీహెచ్ఎంసీ రహదారులకు మరమ్మతులు

**హైదరాబాద్, నమస్తే తెలంగాణ:** హైదరాబాద్ మహానగరంలో అంతర్భాగంగా ఉన్న జాతీయ రహదారుల మరమ్మతుల పనులను డిసెంబర్ 10 లోగా పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్అండ్‌బీ ఈఎన్సీ కార్యాలయంలో రోడ్లు, భవనాల శాఖ అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు చేపట్టిన పనుల పురోగతితోపాటు ఇంకా చేపట్టాల్సిన పనుల జాబితాను తయారు చేయాలని పేర్కొన్నారు. హైవే ప్రాజెక్టుల అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వాని లేఖ రాయాలని చెప్పారు. డిసెంబర్ 15 నుంచి 18 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగే ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

namasthetelangaana.com
నమస్తే తెలంగాణ Sat, 19 November 2(
epaper.namasthetel

## In Mana Telangana

# 10 వరకు హైవే రోడ్ల మరమ్మతులు

**మన తెలంగాణ**/హైదరాబాద్: హైదరాబాద్ నగరం మీదుగా ఇతర జిల్లాలకు వెళ్తున్న జాతీయ రహదారుల మరమ్మతు పనులను డిసెంబర్ 10 వరకు ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఇఎన్‌సి కార్యాలయంలో శుక్రవారం నాడు ఆయన రోడ్ల స్థితిగతులపై సమీక్షించారు. ఇప్పటి దాకా ఆర్ అండ్ బిలో చేపట్టిన పనుల పురోగతితో పాటు, ఇంకా చేపట్టాల్సిన పనులు,వాటి జాబితాను తయారు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇక హైవే ప్రాజెక్టుల అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని సూచించారు. డిసెంబర్ 15 నుండి 18 వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగే ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, అందుకు అవసరమైన నిధులను ఆర్థిక శాఖ నుండి విడుదల అయ్యే విధంగా చూడాలని ఆ శాఖ ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మను మంత్రి ఆదేశించారు. నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ కార్యవర్గ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కమిటిని పునర్వ్యవస్థీకరించిన తర్వాత తొలి సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కేంద్రాల్లోనూ న్యాక్ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, న్యాక్ కార్పస్ ఫండ్‌పై ఆదాయపన్ను మినహాయించాలని, నిరుద్యోగ యువతకు శిక్షణ కోసం 60 కంప్యూటర్లను కొనుగోలు చేయాలని తీర్మానించారు. ఉద్యోగుల సంక్షేమ చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఏడాది కోసం ఇచ్చే ఇంక్రిమెంట్లు, మెడికల్ అలవెన్స్‌లను రూ.3,500 నుండి రూ.5 వేల వరకు పెంచాలని తీర్మానించారు. అలాగే ఉద్యోగులందరికీ ఆరోగ్య బీమా కవరేజీని రూ.3 లక్షలకు పెంచాలని తీర్మానించారు. ప్రతి న్యాక్ ఉద్యోగికి లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పథకాన్ని మూడు నుండి ఐదు లక్షలకు పెంచడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు భిక్షపతి, విజయ్ ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

www.manatelangana.news
మన తెలంగాణ
Sat, 19 November 2016
epaper.manatelangana.news/

## In Andhra Jyothi

# 10లోగా జాతీయ రహదారుల మరమ్మతులు

- అధికారులకు ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల ఆదేశం
- ప్రతి జిల్లా కేంద్రంలో న్యాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు



హైదరాబాద్, నవంబరు 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో అంతర్భాగంగా ఉన్న జాతీయ రహదారుల మరమ్మతు పనులను డిసెంబరు 10వ తేదీలోగా పూర్తిచేయాలని రోడ్లు, భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. హైవే ప్రాజెక్టుల అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని సూచించారు. శుక్రవారం ఈఎన్‌సీ కార్యాలయంలో ఆర్అండ్‌బీ శాఖపై మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి.. ఇంకా చేపట్టాల్సిన పనులు ఉంటే వాటి జాబితాను తయారుచేయాలని ఆదేశించారు. డిసెంబరు 15నుంచి 18వరకు హైటెక్స్‌లో జరిగే ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సు నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని, ఇందుకు అవసరమైన నిధులు ఆర్థిక శాఖ నుంచి విడుదలయ్యే విధంగా చూడాలని ప్రిన్సిపల్ సెక్రటరీ సునీల్‌శర్మను ఆదేశించారు. ప్రతి జిల్లా కేంద్రంలో న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్) శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

ఆంధ్రజ్యోతి
Sat, 19 November 2016
epaper.andhrajyothy.com//c/14753256

**In Andhra Prabha**

## యుద్ధ ప్రాతిపదికన

# రహదార్ల మరమ్మతు

● డిసెంబర్ 10 గడువు ● న్యాక్ ఉద్యోగులకు మరిన్ని సౌకర్యాలు ● సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల



**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** హైదరాబాద్ నగరంలో అంతర్భాగంగా ఉన్న జాతీయ రహదారుల మరమ్మత్తులను డిసెంబర్ 10 నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం ఈఎన్‌సీ కార్యాలయంలో రోడ్లు, భవనాల శాఖపై సమీక్షతో పాటు న్యాక్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా ఆర్ అండ్ బీ రహదారుల పనుల పురోగతితో పాటు చేపట్టాల్సిన పనులపై జాబితాను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. హైవే ప్రాజెక్టుల అనుమతి కోసం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. డిసెంబర్ 15నుంచి 18 వరకు హైటెక్స్‌లో జరగనున్న ఇండియన్ రోడ్ కాంగ్రెస్ సదస్సును విజయవంతం గా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, అవసరమైన నిధులను ఆర్థిక శాఖనుంచి విడుదలయ్యేలా చూడాలని ముఖ్య కార్యదర్శి సునీల్ శర్మను ఆదేశించారు. న్యాక్ (జాతీయ నిర్మాణ సంస్థ) కార్యవర్గ కమిటీ చైర్మన్‌గా ఉన్న తుమ్మల కమిటీ పునర్వ్యవస్థీకరణ తర్వాత తొలిసారిగా న్యాక్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కీలకతీర్మానాలను కమిటీ ఆమోదించింది.

**ప్రధానంగా...**

* ప్రతీ జిల్లా కేంద్రంలో న్యాక్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

* జిల్లా కేంద్రాల్లోని డీఆర్‌డీఏ శిక్షణా కేంద్రాల్లో న్యాక్ శిక్షణా కేంద్రాల కోసం రెండు, మూడు తరగతి గదులను కేటాయించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ...

* నిరుద్యోగ నైపుణ్య యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ...

* కేంద్రంలో ఉన్న అన్ని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐల్లో కూడా నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చే అవకాశాల పరిశీలన...

* న్యాక్ కార్పస్ ఫండ్‌పై కాంట్రాక్టర్లు కోర్టుల్లో వేసిన కేసులను ఉపసంహరించాలని, బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ శాఖ ఏర్పాటు...

* న్యాక్ కార్పస్ ఫండ్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు కోరుతూ తీర్మానం...

* హైదరాబాద్, జగిత్యాల న్యాక్ శిక్షణా కేంద్రాల కోసం కొత్తగా 320 ఇనుప మంచాల కొనుగోలుకు ఆమోదం..

* నిరుద్యోగ యువతకు కంప్యూటర్ శిక్షణ ఇచ్చేందుకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, అవసరమైన 60 కంప్యూటర్ల కొనుగోలుకు తీర్మానం...

-ఉద్యోగుల సంక్షేమ చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఏడాది కోసం ఇచ్చే ఇంక్రిమెంట్, మెడికల్ అలవెన్స్‌లను రూ. 3500నుంచి 5000లకు పెంచాలని తీర్మానించారు.

* ఉద్యోగులందరికీ ఆరోగ్య భీమా కవరేజిని రూ. 3 లక్షలకు పెంచాలని తీర్మానం...

* న్యాక్‌లోని సిబ్బందికి ఎల్ఐసీ గ్రూప్ ఇన్స్యూరెన్స్ పథకాన్ని రూ. 3 లక్షలనుంచి రూ. 5లక్షలకు పెంపు...

ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, ఐకాడ్ ఈఎన్‌సీ విజయ్ ప్రకాశ్, ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ భిక్షపతి, బిల్డర్స్ అసోసియేషన్ ఇండియా తెలంగాణ శాఖ చైర్మన్ సుగుణాకర్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 19 November 2016
epaper.prabhanews.com//c/1475389